



19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 2 ఫిబ్రవరి 2026 పేజీలు 8


రాష్ట్రానికి కొత్త ఊపిరినిచ్చిన

## కేంద్ర బడ్జెట్

☑ బడ్జెట్ 2026 పేదలు, మహిళలు, యువత అభివృద్ధికి దిశానిర్దేశం

☑ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్2026 దేశ పేదలు, మహిళలు, యువత అభివృద్ధిని కేంద్రబిందువుగా ఉంచిన సమగ్ర, సమతుల్య బడ్జెట్ అని

మిగతా 2లో...

కుళ్ళు, కుతంత్ర రాజకీయాలకు

# కేర్ ఆఫ్ అడ్రస్ చంద్రబాబు



- వెంకటేశ్వరస్వామిని స్వప్రయోజనాలకు వాడుకోవడం ఆయనకే చెల్లుతుంది
- అంబటి ఇంటిపై దాడి చేసిన వారిని వదిలివేసి ఆయనను అరెస్ట్ చేస్తారా.?
- రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోంది
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి పేర్ని

**పామర్రు మేజర్ న్యూస్ :** కుళ్ళు, కుతంత్ర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారని మాజీ మంత్రి, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) ఎద్దేవా చేశారు. పామర్రులో మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ గృహం వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 7నియోజకవర్గాల వైసీపీ ఇన్చార్జిలు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, ఉప్పాల రాము, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), దేవభక్తుని చక్రవర్తి, దుక్కిపాటి శశిభూషణ్, మచిలీపట్నం పార్లమెంటు పార్టీ పరిశీలకులు జెట్టి గురునాధంలతో కలిసి ఆయన ఈ సమావేశంలో మాట్లాడారు. రాజకీయంగా తమ అధినేత జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక దుర్మార్గపు ఆలోచనతో ముఖ్యమంత్రి కుటిల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన 2024లో బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు తిరుమల దేవస్థానానికి విచ్చేసి రాష్ట్రంలో ప్రక్షాళన ఈ దేవాలయం నుండే ప్రారంభిస్తానని ప్రకటించడం వెనుక కుట్ర దాగి ఉందనే విషయం ఇప్పుడు

మిగతా 2లో



(మొదటిపేజీ తరువాయి)

### రాష్ట్రానికి కొత్త ఊపిరినిచ్చిన కేంద్ర బడ్జెట్



ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. అభివృద్ధి సంక్షేమాల మధ్య సరైన సమన్వయంతో రూపొందిన ఈ బడ్జెట్ దేశ ఆర్థిక భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ఈ బడ్జెట్ ప్రత్యేక ప్రోత్సాహాలు కల్పించడం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు వ్యాపార రంగంలో ఎదగాలన్న దూరదృష్టికి ఈ బడ్జెట్ బలాన్నిస్తోందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇది దోహదపడుతుందన్నారు. అలాగే చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు పెద్దపీట వేయడం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ముఖ్యంగా బయో ఫార్మా, అర్ధవాహక చిప్ తయారీ, కంటెైనర్ తయారీ, వస్త్ర యంత్రాల తయారీ వంటి రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం దేశీయ పరిశ్రమలను బలపరచడంతో పాటు 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాన్ని మరింత వేగవంతం చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్2026 ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు ఆశాజనక దిశను చూపిందని గద్దె అనురాధ అన్నారు. క్రిటికల్ మినరల్స్ కారిడార్, హై–స్పీడ్ రైలు కనెక్టివిటీ, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, పర్యాటక రంగానికి ఇచ్చిన ప్రోత్సాహాలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి గేమ్‌చేంజర్‌లుగా మారనున్నాయని స్పష్టం చేశారు. రూ.12.2 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించడం ద్వారా రోడ్లు, రైల్వేలు, హై–స్పీడ్ కారిడార్లు, మౌలిక సదుపాయాల నిర్మాణం వేగవంతమవుతుందని, ఇది ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి కూడా కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మౌలిక సదుపాయాల రిస్క్ గ్యారెంటీ ఫండ్, స్వామిహ్ ఫండ్2, కంటెైనర్ తయారీ పథకాలు నిర్మాణమౌలిక రంగాలకు కొత్త ఉత్సాహం ఇవ్వనున్నాయని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన అవకాశాల ను వినియోగించుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచిపెట్టాయని, దాని ప్రభావంతో యువత నిరుద్యోగంలోకి నెట్టబడిందని ఆమె తీవ్రంగా విమర్శించారు. కేంద్రం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునే దూరదృష్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని స్పష్టం చేశారు. "నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా, సాంకేతికంగా అగ్రగామిగా నిలుస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌ను రాష్ట్రాభివృద్ధికి సమర్థంగా మలచగలిగే సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉంది" అని గద్దె అనురాధ అన్నారు. ఈ ప్రజాహిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**పామర్రు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పామర్రు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురుకులం ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశించేందుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రవేశానికి సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19వ తేదీలోగా అర్హత కలిగి ఆసక్తి కలిగిన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2025 – 26 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదివి ఉండవలసి ఉంటుందన్నారు. కృష్ణాజిల్లాకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నేరుగా తమ గురుకులంలో గాని లేదా వారి గ్రామంలోని ఇంటర్నెట్ సెంటర్ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు, ఫోటో తీసుకొని వెళ్లవలసి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసేందుకు వంద రూపాయల రుసుము కూడా చెల్లించాలని తెలిపారు. దరఖాస్తు చేసిన వారికి మార్చి 1వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అలాగే ఆరు నుండి పదవ తరగతి వరకు కూడా ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వారికి కూడా ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు పామర్రు లోని గురుకులంలో నేరుగా సంప్రదించవచ్చునని లేదా 94929 77965, 97012 04326, 85209 76560 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని శ్రీనివాసరావు తెలిపారు.

# కుళ్ళు, కుతంత్ర రాజకీయాలకు కేర్ ఆఫ్ అడ్రస్ చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్యామలరావును దేవస్థానం ఈవోగా నియమించి ఆయన ద్వారా నెయ్యి కల్తీ జరిగిందని ప్రచారాన్ని ప్రారంభించారన్నారు. నెయ్యి కల్తీ జరిగినట్లుగా గుర్తించి నాలుగు ట్యాంకర్లను వెనుకకు పంపామని ప్రకటించి, అనంతరం తిరిగి వేరే పేరుతో అవే టాంకర్లను తిరిగి దేవస్థానానికి తీసుకురావడం నిజం కాదా అంటూ ప్రశ్నించారు. ఇదే విషయాన్ని సిట్ తమ నివేదికలో కోర్టుకు సమర్పించిందన్నారు. అంతేకాక నెయ్యి కల్తీ జరిగితే జులై నెల వరకు అదే కాంట్రాక్టును ఎందుకు కొనసాగించారని, ఆ ఏజెన్సీల ద్వారానే ఎందుకు కొనుగోలు చేశారని ఆయన ప్రశ్నించారు. అప్పట్లోనే ఎన్ డిడిబి, ఎన్డిఆర్ రిపోర్ట్ లలో ఎక్కడ జంతువుల కొవ్వుగాని అవశేషాలు గాని కనిపించలేదని నిర్ధారించిన విషయం నిజం కాదా అంటూ ప్రశ్నించారు. గుజరాత్ లో నిర్వహించిన శాంపిల్స్ తనిఖీలు ఎటువంటి జంతువు అవశేషాలు లేవని నివేదిక వచ్చిన విషయం వాస్తవం కాదా అన్నారు. తమ ప్రభుత్వం దిగిపోయాక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెయ్యి శాంపిల్స్ తీసి పరీక్షలకు పంపి కల్తీ నెయ్యి అంటూ తమపై నిందలు వేయటం ఎంతవరకు సమంజసం అన్నారు. 2014 నుండి ఇదే బోలో బాబా డైరీ వేరే కంపెనీ పేరుతో అదే డైరెక్టర్లుగా ఉన్న వేరే కంపెనీ పేరుతో తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిట్ కూడా తమ నివేదికలో జంతువులకు సంబంధించిన కొవ్వు పదార్థాలు ఈ నెయ్యిలో లేవని కోర్టుకు సమర్పించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం ప్రారంభించారన్నారు. ఊరూరా ఫ్లెక్సీలు వేసి తమ నాయకుడిని కించపరుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఒక ముఖ్యమంత్రి ప్రజల మధ్య విద్వేషాలు, ఆందోళనలు రెచ్చగొట్టి పాశవిక ఆనందం పొందుతున్నారన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని స్వప్రయోజనాల కోసం వాడుకోవడం చంద్రబాబుకే చెల్లుతుందని విమర్శించారు. దీనికి వంతపాడుతూ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో పంది కొవ్వు, జంతు అవశేషాలతో తయారీకి వాడారని, అలాగే అదే నెయ్యి తో అయోధ్యకు లక్ష లడ్డూలు తిరుపతి నుండి పంపడం, ఆ లడ్డూ ప్రసాదాన్ని ప్రపంచ వ్యాప్తంగా హిందువులు తినటం ఘోరమని దొంగ కన్నీరు కార్చడం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ కి నిదర్శనం అని ధ్వజమెత్తారు. జగన్మోహనరెడ్డిని అణగదొక్కేందుకు సాక్ష్యాత్తు శ్రీనివాసుడిని అడ్డుపెట్టుకోవడం వారి కుతంత్ర బుద్ధికి నిదర్శనం అని పేర్ని నాని స్పష్టం చేశారు. రాష్ట్ర డిజిపి కూడా తమ కింద పోలీస్ సిబ్బందితో తప్పుడు పనులు చేయిస్తున్నారని విమర్శించారు. ఆత్మాభిమానం చంపుకుని పోలీసులు కూడా తమపై అధికారులు చెప్పినట్లు చేయాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్రంలో తప్పుడు ప్రచారం చేస్తూ బ్యానర్లు ఏర్పాటు చేయడాన్ని తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపామన్నారు. దాంట్లో భాగంగానే గుంటూరు జిల్లాలో అంబటి రాంబాబు అక్కడ ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించాలని డిమాండ్ చేయడంతో పాటు తన పార్టీ పిలుపుమేరకు శనివారం స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన బయటకు రాగానే తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఆయనపై దాడికి దిగడమే కాక దుర్భాషలు ఆడారని పేర్కొన్నారు. ఆయన తల్లిని, సతీమణిని కూడా వారు దుర్భాషలాడటంతో ఆవేదనకు గురైన అంబటి రాంబాబు ఆవేశంలో నోరు జారారని పేర్కొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా ప్రెస్ మీట్ పెట్టి తాను ఆవేశంలో పరుష పదజాలం మాట్లాడిన విషయం యదార్థమేనని, అయితే తాను అలా మాట్లాడి ఉండకూడదని ఆయన పశ్చాత్తాపం ప్రకటించారన్నారు. అయినప్పటికీ చంద్రబాబు నాయుడు తమ పార్టీ శ్రేణులను రెచ్చగొట్టి ఆయన ఇంటిపై దాడికి పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ విధంగా చేసిన తప్పును బహిరంగంగా ఒప్పుకునే నాయకుడు ఎవరైనా తెలుగుదేశం, జనసేన పార్టీలో ఉన్నారా అంటూ పేర్ని నాని ప్రశ్నించారు. పోలీసులు కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు కాపలాగా ఉండే పరిస్థితిని ఈ రాష్ట్రంలోనే చూస్తున్నామన్నారు. తెలుగుదేశం గుండాలు అంబటి రాంబాబు ఇంటి పైకి వచ్చి దౌర్జన్యం చేస్తే పోలీసులు వారిపై చర్యలు తీసుకోకుండా అంబటిని అరెస్ట్ చేయడం రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని పేర్కొన్నారు. ఇటువంటి ఆటవిక చర్యలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై ప్రజా పోరాటం చేస్తామన్నారు. అంతేకాక రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక రాక్షస పాలన గురించి ప్రచారం నిర్వహిస్తామని ప్రతి ఒక్కరికి ఈ రాష్ట్రంలో జరిగే అప్రజాస్వామిక పాలనపై అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ కలియుగ వెంకటేశ్వరుని ప్రార్థిస్తున్నామన్నారు.

# అంబటి వ్యాఖ్యలపై గన్నవరం టీడీపీ శ్రేణుల నిరసన..



**గన్నవరం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గన్నవరం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

**అంబటి వ్యాఖ్యలు రాజకీయ స్థాయిని దిగజార్చాయి. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు.**

గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు మాట్లాడుతూ, అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు రాజకీయ స్థాయిని దిగజార్చేలా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు పదే పదే వైసీపీకి గుణపాఠం చెబుతున్నా కూడా వారి భాష మారకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడిపై బూతు భాష ప్రయోగించే అర్హత అంబటికి లేదని, వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే మాటలు : దొంతు చిన్నా.**

రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొంతు చిన్నా మాట్లాడుతూ, అంబటి మాట్లాడిన మాటలు ప్రజాస్వామ్య వ్యవస్థకే తూట్లు పొడిచేలా ఉన్నాయని మండిపడ్డారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబు నాయుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం అతి నీచమైన రాజకీయానికి నిదర్శనమన్నారు. ఇలాంటి నేతలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

**మహిళా సమాజాన్ని అవమానించే భాషను సహించం : మూల్పూరి సాయికల్యాణి**

రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికల్యాణి మాట్లాడుతూ, అంబటి వ్యాఖ్యలు మహిళా సమాజాన్ని తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచే భాషను తెలుగుమహిళా ఎప్పటికీ సహించదని స్పష్టం చేస్తూ, బహిరంగ క్షమాపణ చెప్పకపోతే మహిళా లోకం నుంచి గట్టి నిరసనలు తప్పవని హెచ్చరించారు.

**ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు : పొదిలి లలిత.**

టీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పొదిలి లలిత మాట్లాడుతూ, వైసీపీ నేతలు ప్రజల తీర్పును గౌరవించకుండా అసభ్య భాషకు దిగుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ప్రజలనే అవమానించినట్టేనని పేర్కొన్నారు.

**మహిళల సహనాన్ని పరీక్షించొద్దు : మేడేపల్లి రమ**

గన్నవరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ మాట్లాడుతూ, మహిళలను తక్కువచేసేలా మాట్లాడే నాయకులను ప్రజలు ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే మహిళా శక్తి ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

**అంబటి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి : టీడీపీ నేతలు**

మండల టీడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, కొలుసు రవీంద్రబాబు, ఏఎంసీ డైరెక్టర్ లు బెజ్జవరపు సూర్యకుమారి, కానూరు శేషుమాధవి తదితరులు మాట్లాడుతూ, అంబటి రాంబాబు వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, మహిళలను అవమానించేలా మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమన్నారు. ప్రజలు ఇప్పటికే వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని గుర్తుచేస్తూ, ఇంకా ఇలాంటి భాష వాడితే రాజకీయంగా రాష్ట్ర బహిష్కరణ తప్పదన్నారు. అంబటి తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**గాంధీ బొమ్మ సెంటర్‌లో దిష్టిబొమ్మ దగ్ధం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.**

మీడియా సమావేశం అనంతరం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్‌లో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి "డౌన్ డౌన్ అంబటి", "జోహార్ చంద్రబాబు" అంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్నవరం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని అంబటి రాంబాబును తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దొంతు చిన్నా ఆధ్వర్యంలో ఫిర్యాదు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొంతు చిన్నా, రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికల్యాణి, టిడిపి నాయకులు గుజ్జర్లపూడి బాబూరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, కొలుసు రవీంద్రబాబు, కొండేటి వెంకటేశ్వరరావు, బొప్పన హరికృష్ణ, బుస్సే నాగప్రసాద్, బోడపాటి రవి, పొదిలి లలిత, మేడేపల్లి రమ, జొన్నలగడ్డ సుధాకర్, తంగిరాల శ్రీనివాసరావు, తిరుదీధి నరేష్, పుట్టా సురేష్, కుందేటి చంద్రకాంత్, బెజ్జవరపు సూర్యకుమారి, పడమట రంగారావు, కానూరు శేషుమాధవి, గరిమెళ్ల నరేంద్ర, మందాది రవీంద్ర, నిమ్మకూరి మధు, కొమ్మారెడ్డి రాజేష్, చిలకపాటి శ్రీనివాసరావు, కొల్లూరు చంద్రకాంత్, సూరిబోయిన రాంబాబు, కంచర్ల సూర్య తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురు సత్కారంతో ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గన్నవరం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** గురువుల రుణం తీర్చుకోలేనిదని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అధ్యక్షుడు చెక్కిరాల చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఉన్న మహా రుద్రాక్ష గోశాల ప్రాంగణంలో గన్నవరం బాలుర జడ్పీ హైస్కూల్ 1984 85వ సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు టిఎస్ఆర్కే ప్రసాద్, జయరాజు, దావినేని సాంబశివరావు దంపతులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆనాడు చదువులు నేర్పిన గురువుల మార్గదర్శనంలో ఎంతో ప్రగతి సాధించామని పేర్కొన్నారు. గురువులు తమ జీవితాలను త్యాగం చేసి విద్యార్థిని పరిపూర్ణంగా తయారు చేస్తారని దానికి నిదర్శనం తామేనని పూర్వ విద్యార్థులు తమ సందేశాలలో పేర్కొన్నారు. అంతేగాక చదువుకున్న పాఠశాల అభివృద్ధికి మన వంతు కర్తవ్యం గా బాటలు వేయాలని తీర్మా నించారు. ఈ సమావేశంలో గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే వంద సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలని టి ఎస్ ఆర్ కే ప్రసాద్ పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆర్థికంగా తన కుటుంబం ఈ ఉత్సవాలకు పూర్తి సహకారం అందిస్తుందని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి దామెర సీతారామయ్య మాట్లాడుతూ.. 1984 85 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం జరుపుకోవడం ఇది మూడో సంవత్సరం అని జయప్రదంగా దీన్ని నిర్వహించామని పేర్కొన్నారు. మిగిలినవారికి ఆదర్శప్రాయంగా ఈ బ్యాచ్ నిలవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ పూర్వ విద్యార్థులు తమ వంతుగా నిరంతరం కలివిడిగా ఉంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలకు జ్ఞాపకం చేసుకుంటూ పరస్పరం వ్యక్తిగతంగా సహకరించుకుంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పలవరిస్తూ ముందుకు సాగటం ఎంతైనా అభినందన అభినందించలేక చేయమని పలువురు వక్తలు ఈ సందర్భంగా అన్నారు. మహా రుద్రాక్ష హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కొల్లిపర శివప్రసాద్ పూర్వ విద్యార్థిగా ఈ ఆత్మీయ సమ్మేళనంకు ఆతిథ్యం ఇచ్చారు. ఆయనను సాటి విద్యార్థులు శాలువాలతో బొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గురువులకు పూర్వ విద్యార్థులు సత్కారం చేశారు. చెక్కవరపు శ్రీరామచంద్రమూర్తి, కస్తూరి అప్పారావు, గుడిమెళ్ళ శ్రీనివాసరావు, యుగంధర్ మల్లంపాటి, శివ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# నోరు అదుపులో పెట్టుకో రాంబాబు హద్దులు దాటితే దేహశుద్ధి తప్పదు

## రెడ్డిగూడెం మండల టీడీపీ నాయకుల హెచ్చరిక



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో, వైసీపీ నేత అంబటి రాంబాబు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలపై రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధి హద్దులు మీరి, అవమానకరమైన భాషతో రాజకీయ విషపూరిత వాతావరణాన్ని సృష్టించడం దురదృష్టకరమని వారు విమర్శించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ విమర్శలుగా కాకుండా, సమాజంలో ఉద్రిక్తతలు రేకెత్తించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయని మండల నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, మాటలతో రెచ్చగొట్టే రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, అంబటి రాంబాబు తన నోటిని అదుపులో పెట్టుకుని, హద్దులు దాటకుండా మాట్లాడాలని కఠిన స్వరంతో సూచించారు. రాజకీయ భేదాలు ఉండవచ్చు గానీ, వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో చెల్లవని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే తగిన స్థాయిలో రాజకీయంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే ప్రతిఘటన ఉంటుందని వారు తెలిపారు. రెడ్డిగూడెం మండలంలో తెలుగుదేశం పార్టీ శాంతియుత రాజకీయాలకు కట్టుబడి ఉందని, కానీ నాయకుల గౌరవంపై దాడులు జరిగితే మౌనంగా ఉండబోమని ఈ సందర్భంగా పార్టీ నేతలు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చ జరగాల్సిన రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు చోటు లేదని పేర్కొంటూ, అంబటి రాంబాబు తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జి కొండూరులో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నారా లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు మాజీ మంత్రి జోగి రమేష్ లక్ష్మీపార్వతులపై కోటమి నాయకులు ఆదివారం ధ్వజమెత్తారు జి కొండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు కార్యదర్శి లంక నాగేశ్వరావు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ నకిలీ నెయ్యి వ్యవహారంలో సిబిఐ సిట్ దర్యాప్తులో జంతు మాంసం కృతుల కొవ్వును, కెమికల్ ను కలిపారని గత ప్రభుత్వంపై సిబిఐ చిట్ నీగ్గు తేల్చగా ఆ వ్యవహారాన్ని పక్కదో పట్టించడం కోసం ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు మాజీ మంత్రి జోగి రమేష్ లక్ష్మీపార్వతులు ప్రస్తుతం ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం నారా లోకేష్ పై విమర్శలు చేయడం తగదు అన్నారు జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూడటం కోసమే ఈ విధమైన విమర్శలకు వారు పాల్పడుతున్నారని ఇది ఇలానే కొనసాగితే తెలుగుదేశం కార్యకర్తలు కూటమి నాయకులు ఊరుకోరని తగిన గుణపాఠం చెబుతారని వారు హితవు పలికారు మాజీ ఏఎంసీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసరావు మాజీ ఏఎంసీ చైర్మన్ మధు ఆంజనేయులు మాట్లాడుతూ అంబటి రాంబాబు జోగి రమేష్ లక్ష్మీపార్వతులు జగన్ చేతిలో కీలుబొమ్మలని జగన్ కళ్ళలో ఆనందం చూడటం కోసమే చంద్రబాబును లోకేష్ ను విమర్శిస్తున్నారని ఏదో స్వలాభం కోసమేవీరూ ముగ్గురు పనిచేస్తున్నారని వారు విమర్శించారు ముఖ్యంగా జోగి రమేష్ అనే వ్యక్తి కల్తీ మద్యం కల్తీ నెయ్యి వ్యవహారాల్లో ఇసుక మాఫియా బూడిద మాఫియా అగ్రిగోల్డ్ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లు తదితర వాటిలో ప్రధాన నిందితుడైన జోగి రమేష్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు తను కల్తీ మద్యం కేసులో జైలు చేసి వచ్చారని మరోసారి చంద్రబాబు ఇంటికి వెళ్తానని చెప్పిన జోగి రమేష్ ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు ఇంటికి వెళితే తిరిగి వీల్ చైర్ లో వస్తారని తెలుగుదేశం కార్యకర్తలు కూటమి నాయకులు చూస్తూ ఊరుకోరని ఆయన తెలిపారు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పజ్జూరు వెంకయ్య మాట్లాడుతూ జోగి రమేష్ అనే వ్యక్తి గతంలో అన్నిటికీ కౌంటర్లు దర్శన మాజీ మంత్రిగా పేరు పొందిన వ్యక్తిని కల్తీ కళ్ళు కల్తీ మద్యం కల్తీ నెయ్యి ఇసుక బూడిద కుంభకోణాల్లో చిత్త హస్తుడి ని మైలవరం నియోజవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు ఇకపై నోరు అదుపులో పెట్టుకోకపోతే తెలుగుదేశం కార్యకర్తలు కూటమి శ్రేణులు తగిన బుద్ధి చెబుతారన్నారు ఈ కార్యక్రమంలో నెల్లూరు లీలా శ్రీనివాస్ లంక రామకృష్ణ దనేకుల బుల్లిబాబు మాజీ జెడ్పిటిసి ఖాజా బ్రహ్మయ్య మంచినేని రాజశేఖర్ అంకం సురేష్ బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు పటాపంచుల నరసింహారావు అంకం సురేష్ పచ్చిగోళ్ళ బాలకృష్ణ బద్రి వెంకటేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షులు పర్చూరు విజయ్ పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు పజ్జూర్ శ్రీనివాసరావు తదితరులు నిరసన ర్యాలీ నిర్వహిస్తూ అంబటి రాంబాబు దిష్టిబొమ్మను జి కొండూరు పంచాయతీ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో పజ్జూరు విజయ్ మాజీ సర్పంచ్ బడుగు రమేష్ చందా నాగయ్య పజ్జూరు బుల్లి బాజినేని సీతారామరాజు బొర్రా అశోక్ బేతపూడి ఏసు దాసరి హనుమంతరావు ఆర్ఆర్ సూరిబాబు బెజవాడ గణపతి అబ్బాయి ప్రత్తిపాటి ఆదామ్ మందాది కోటేశ్వరావు అన్ని గ్రామల పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదే విధంగా కలెక్టర్ కార్యాలయ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## పోతేపల్లి పంచాయతీలో భగ్గుమన్న కూటమి నేతలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై బగ్గుమన్న కూటమి నాయకులు పోతేపల్లి పంచాయతీ జువెలరీ పార్క్ దగ్గర అంబటి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. సభ్యత సంస్కారం మరిచిన ఆంబోతు అంబటి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు అంబటిని వైసీపీ నుండి సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని,కమ్మిలి మధు నారగాని వాణి,కాగిత సుబ్రహ్మణ్యం, లింగం విజయ,పామర్తి నాగరాజు, కాగిత శేషు, తోట రాజేష్, పామర్తి వీరబాబు, పామర్తి పృథ్వి వేముల వెంకటేశ్వరరావు, పరసా కాశీ, బొర్రా వీరాంజనేయులు, కాగిత ఆదినారాయణ, టిడిపి శ్రేణులు కూటమి కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డాడ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో కుమార్ రాజా పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఏర్పాటు

## రెవిన్యూ జె.ఎ.సి చైర్మెన్‌గా భూపతిరాజు రవీంద్ర రాజుని ఏకగ్రీవంగా ఎన్నిక





**విజయవాడ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జెఎసి విజయవాడ గాంధీనగర్ ఫిలింఛాంబర్ లో ఆదివారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రెవిన్యూ జె.ఎ.సి చైర్మెన్ గా భూపతిరాజు రవీంద్ర రాజుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సెక్రటరీ జనరల్ గా బి. మధుబాబు, కన్వీనర్ బి సుగుణ, కో చైర్మెన్ ఎన్. పెద్దయ్య, ట్రెజరర్ గా చంద్రమౌళి, ఆర్గనైజర్ సెక్రటరీ కె. రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరి ఆర్.శ్రీనివాస్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ జి.శరత్ కుమార్, వైస్-చైర్మెన్స్-9, జాయింట్ సెక్రటరీలు - 9 మందితో మొత్తం 26 మందితో ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెవిన్యూ జెఏసి ముఖ్య ఉద్దేశ్యం రెవిన్యూలో పని చేస్తున్న విఆర్ఎ నుండి తహసీల్దార్ వరకు వారి సమస్యల పరిష్కారమే అజెండాగా పని చేయడం జరుగుతున్నదని తెలియజేసిన ఏపీఏఆర్ జెఏసి చైర్మెన్ బి. రవీంద్రరాజు ముఖ్యంగా ప్రస్తుతం ఈ రాష్ట్రంలో పని చేయుచున్న వీఆర్ఎ, వీఆర్వో లు, సర్వేయర్లు సమస్యలపై రెవిన్యూ మంత్రి దృష్టికి జెఏసి తరుపున తీసుకెళ్ళి సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తాం అని తెలియజేశారు. అప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ టు రూల్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయలని రెవిన్యూ జెఏసి కూడా తీర్మానం చేయడం జరిగింది. వెంటనే వీఆర్ఏ, వీఆర్వో, సర్వేయర్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. ఈ జేఏసి ఏర్పానికి ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలో ఉన్న ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర రావు ఈ రాష్ట్రంలో ఉన్న రెవిన్యూ సమస్యలు పట్టించుకోకుండా కేవలం సొంత స్వలాభం కోసం రెవిన్యూ స్పోర్ట్స్ పేరుతో అనాధికారకంగా కోట్లాది రూపాయలు వసూలు చేసుకోవవం, ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి భజన చేయడం అతని నైజం. మొన్నటి వరకు ప్రభుత్వం కూటమి ప్రభుత్యం ముఖ్య మంత్రి ఉద్యోగ సంఘాలకు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లదేని విరమర్శించడం, మరలా లాబియింగ్ లు మొదలు పెట్టి, గత ప్రభుత్వంలో రెవెన్యూస్పోర్ట్స్ 30 లక్షలు మంజూరు చేస్తే ఈ (ప్రభుత్వం లో) 80 లక్షలు మంజూరు చేయించు కోవడంలో అంతర్యం ఏమిటి? గత ప్రభుత్వం మరలా 125 సీట్లతో అధికారం చేపడుతుంది అని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత కాలం స్తబ్దతగా ఉంది రెవెన్యూ స్పోర్ట్స్ 80 లక్షలు కూటమి ప్రభుత్వం తో మంజూరు చేయించుకున్న తర్వాత మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి భజనలు చేస్తే కూటమి ప్రభుత్యం నమ్మే పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వానికి 2024 ఎన్నికలలో ఉద్యోగ సంఘాలు ఎవరు ఎవరికి మద్దతు ఇచ్చారో కూటమి ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని తెలిపిన ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ భూపతిరాజు రవీంద్ర రాజు, సెక్రటరీ జనరల్ బి. మధుబాబు, కన్వీనర్ బి.సుగుణ, కో చైర్మెన్ ఎన్ పద్దయ్య, ట్రెజరర్ చంద్రమౌళి, ఆర్గనైజర్ సెక్రటరీ రాజశేఖర్, పబ్లిసిటీస్ సెక్రటరీ ఆర్. శ్రీనివాస్ తెలియజేశారు.



## గంగానమ్మ జాతరలో పాల్గొని 50 వేలు విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే కైలే

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు జరుగుతున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పామర్రు మాజీ శాసన సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి జాతర నిర్వాహకులకు 50వేల రూపాయలు విరాళాన్ని అనిల్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టుదల దీక్ష ఉంటే సాధించలేనిది ఏదీ లేదు అని నిరూపించిన సాయి ప్రవల్లిక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం విడుదలైన గ్రూప్1 ఫలితాల్లో మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన యస్. సత్యనారాయణ పద్మ దంపతుల కుమార్తె సాయి ప్రవల్లిక డిప్యూటీ కలెక్టర్ కేడర్ పోస్టుకు ఎంపికై బందర్ నగరానికి మంచి పేరు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా మచిలీపట్నంలో ఆమె నివాసంలో వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక కమిషనర్ వీర వెంకట బాపిరాజు మాట్లాడుతూ, అత్యంత కఠినమైన గ్రూప్1 పరీక్షల్లో విజయం సాధించడం వెనుక సాయి ప్రవల్లిక యొక్క అచంచలమైన పట్టుదల, నిరంతర కృషి ఉన్నాయని ప్రశంసించారు. భవిష్యత్తులో ప్రజలకు ఉత్తమ పాలన అందిస్తూ ఆదర్శవంతమైన అధికారిణిగా నిలవాలని ఆకాంక్షించారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు మాట్లాడుతూ, కష్టాలను ఎదుర్కొని లక్ష్యాన్ని చేరుకోవడంలో సాయి ప్రవల్లిక చూపిన ధైర్యం, దీక్ష నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆమె విజయం మరెందరికో మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ కార్యదర్శి కంచనపల్లి కృష్ణ మోహన్ రావు, ఉపాధ్యక్షులు రేపల్లె హనుమంతరావు, పి. హరి రామకృష్ణతో పాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొని సాయి ప్రవల్లికను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఘనంగా విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజినీర్ సత్యానందం పదవీవిరమణ





**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలోని రమేష్ హస్పటల్ ఎదురుగా ఉన్న విద్యుత్తు శాఖ సీఎండీ కార్యాలయంలో చీఫ్ ఇంజినీర్ సత్యానందం పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు విద్యుత్తు శాఖ సీఎండి పుల్లారెడ్డి, డైరక్టర్ టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, హెచ్ ఆర్ డైరక్టర్ టిఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఉన్నతాధికారులు తోటి ఉద్యోగులు, సత్యానందంతో కలిసి పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. సత్యానందం భవిష్యత్తులో రాజకీయం రంగంలో చూడాలని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సత్యానందం పదవి విరమణ పొందినా కూడా వేరే రూపంలో తిరిగి విద్యుత్ శాఖలో విధులు తప్పక విధులు నిర్వహిస్తారని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.... పదవీవిరమణ సందర్భంగా ఛీఫ్ ఇంజినీర్ సత్యానందం, మణి కుమారి దంపతులను మొదటిగా సీఎండి పుల్లారెడ్డి, డైరక్టర్లు ఇతర ఉన్నతాధికారులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం విద్యుత్తు ఉద్యోగులు సిబ్బంది అంత కలిసి సత్యానందం దంపతులకు పుష్పగుచ్చాలు శాలువాలతో ముచ్చెత్తారు. అనంతరం విద్యత్తు శాఖ సీఎండీ పుల్లారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు శాఖ ఏ పని అప్పగించిన ఒక ఛాలెంజ్ గా తీసుకుని అ పనిని విజయవంతంగా పూర్తిచేసేవరకు నిద్రపోని గొప్ప వ్యక్తి ఛీఫ్ ఇంజినీర్ సత్యానందం అని విద్యుత్తు శాఖ సీఎండీ పుల్లారెడ్డి అన్నారు.. అందరికి ఉద్యోగులతో మంచి సంబంధాలు కలిగి ఉండటం సామాన్య విషయం కాదు అని స్పష్టంచేశారు. అనంతరం సత్యానందం మాట్లాడుతూ నేడు ఛీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తు పదవీవిరమణ పొందుతున్నానంటే దినికి ప్రధాన కారణం సీఎండి పుల్లారెడ్డి, డైరక్టర్ అపరేషన్ డైరక్టర్ హెచ్ ఆర్ వాళ్లకి రుణపడి ఉంటానని తెలిపారు.ఇన్నేళ్ల సర్వీసులో ఉన్నతాధికారలు ఉద్యోగులు. సిబ్బంది అందించిన అదరాభిమానలు మరిచిపోలేమని కొనియాడరు. నా సర్వీసులో ఎంతోమందికి సాయం చేశారనని చెప్పారు. విద్యుత్తు శాఖ మరణాలు జరిగితే వారి కుటుంబాలకు తక్షణమే బిల్లులు చేయించి అండగా నిలిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మురళీకృష్ణ, మూర్తి సీజీఎం లు జై కిషోర్ బాబు, సుబ్బారావు, శ్రీనివాసరావు, ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధి రామకృష్ణ, ఈ ఈ హనుమయ్య, జిఎం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సేవలందిస్తా..

## సివిల్స్ సాధించడమే తదుపరి లక్ష్యం

## గ్రూప్-1 విజేత భానుప్రకాష్



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** గ్రూప్-1 ఫలితాల్లో సత్తా చాటి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ (ఏసీ) గా ఎంపికైన నరహరిశెట్టి భానుప్రకాష్‌ను ఆదివారం స్థానిక చైల్డ్ హుడ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు వారి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ప్రముఖ న్యాయవాది నరహరిశెట్టి ఈశ్వరరావు కుమారుడైన భానుప్రకాష్ తండ్రి లాగానే దివిసీమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షస్తూ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సత్కారాన్ని స్వీకరించిన అనంతరం భానుప్రకాష్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా, అవినీతికి తావులేకుండా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. సమాజానికి మేలు చేస్తూ, ఒక మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకుంటానని పేర్కొన్నారు. అయితే తన ప్రయాణం ఇక్కడితో ఆగిపోలేదని, భవిష్యత్తులో సివిల్స్ రాసి ఐ.ఏ.ఎస్ (ఐఏఎస్) లేదా ఐ.పి.ఎస్ (ఐపీఎస్) సాధించడమే తన తదుపరి లక్ష్యమని తన మనోగతాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి. లీలా కృష్ణ, అలపర్తి గోపాలకృష్ణ, అన్నపరెడ్డి కృష్ణ, సామర్ల మల్లిఖార్జునరావు, మోపిదేవి శ్రీను, బండే శ్రీను, పివి ప్రసాద్, ఎస్ నారాయణ, రామమోహన్, బి. మధుసూదనరావు, చందు శ్రీనివాసరావు, అడ్వకేట్ నరహరిశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొని భానుప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా ద్రోహులు అంబటి రాంబాబు, జోగి రమేష్‌లను తరిమి కొట్టాలి



**జి.కొండూరు, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి అనంతరం ప్రధాన కూడలిలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తున్న అంబటి రాంబాబు.. సీఎం చంద్రబాబుపై దూషణలకు దిగడం హేయం. ఇటువంటి ప్రవర్తన కారణంగానే జనం తిరస్కరణకు గురై 11 సీట్లకు పరిమితమైన వైకాపా.. ఇంకా అదే పంథాను కొనసాగిస్తుండటం దురదృష్టకరం. ప్రజలు పాతాళానికి తొక్కినా ఆ పార్టీకి బుద్ధిరాలేదు. రాంబాబు బరితెగించి సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడటం దారుణం. వైకాపా నేతలు మదమెక్కి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో అశాంతిని రగిల్చేలా అంబటి లాంటి వారిని జగన్రెడ్డి రోడ్డుపైకి వదిలారు. అంబటి వ్యాఖ్యలకు సభ్యసమాజం సిగ్గుపడుతోంది. వైకాపా నేతల బరితెగింపు వ్యాఖ్యల వెనక జగన్ కుట్ర ఉంది.అంబటి రాంబాబు తక్షణమే క్షమాపణ చెప్పాలి. చంద్రబాబు చేస్తున్న అభి వృద్ధి చూసి ఓర్వలేక వైకాపా బూతుల దాడికి దిగుతోంది. కల్తీ నెయ్యి కేసులో అడ్డంగా దొరికిన వైకాపా.. డైవర్షన్ రాజకీయాలకు తెరతీస్తోంది.

**కూటమి ప్రభుత్వ సహనాన్ని తక్కువగా అంచనా వేయవద్దు**

సీఎం చంద్రబాబుపై అంబటి అనుచిత వ్యాఖ్యలు దారుణం. సీఎం పదవిలో ఉన్న వ్యక్తిని దూషించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. అంబటి బహిరంగ క్షమాపణ చెప్పాలి. రాజకీయ విమర్శలు హద్దు దాటితే ప్రజలు సహించరు. సీఎం చంద్రబాబును దూషించడం క్షమించరాని నేరం. సంస్కార హీనుడైన అంబటి రాంబాబును తక్షణమే అరెస్టు చేయాలి. తల్లి, చెల్లి, మహిళలంటే జగన్కు గౌరవం లేదు. జగన్, వైకాపా నాయకులు రాజకీయాలకు అనర్హులు. తక్షణమే వైకాపాను ఎన్నికల సంఘం నిషేధించాలి. వైకాపా నాయకులంతా చంద్రబాబుకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. అంబటి వ్యాఖ్యలు వైకాపా నీచ రాజకీయాలకు నిదర్శనం. వైకాపా నాయకులు చిందులు తొక్కుతూ, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. బాధ్యతాయుతంగా ఉండటం మానేసి, బజారు భాషతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు.ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు వాతలు పెట్టినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాలేదు. సీఎం చంద్రబాబుపై అంబటి జుగుప్సాకర వ్యాఖ్యలు చేయడం హేయం. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నారు. అధికారం కోల్పోయిన అసహనంతో గొడవలు పెట్టుకోవడం, నోటికి వచ్చినట్లు మాట్లాడటం వైకాపా నేతలకు అలవాటైంది. గతంలో పోలీసులను, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించిన చరిత్ర అంబటిది. ఇలాంటి వ్యాఖ్యలను సహించేది లేదు. సీఎం చంద్రబాబును ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగు ప్సాకరం. కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిన వైకాపా.. డైవర్షన్ రాజకీయాలు చేస్తోంది. అందులో భాగంగా అంబటి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయ నకు వయసు పెరిగింది కానీ బుద్ధి మారలేదు.చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలు వైకాపా దిగ జారుడుకు నిదర్శనం. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోం. రాంబాబు వ్యాఖ్యలు హేయమైనవి.. కఠినచర్యలు తప్పవు.నోటికొచ్చినట్లు మాట్లాడిన అంబటి రాంబాబుకు సభ్య సమాజంలో చోటు లేదు. ఆయనకూ తల్లిదండ్రులు ఉన్నారు.. వారిపై ఎవరైనా ఇలాంటి దూషణలకు పాల్పడితే అంబటి సహించగలరా? వెంటనే సీఎం చంద్రబాబు కుటుంబానికి క్షమాపణ చెప్పాలి. జగన్ కనుసన్నల్లోనే అంబటి సహా వైకాపా నేతలు అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.అంబటి రాంబాబు వ్యాఖ్యలు చూస్తే వైకాపా వారికి కనీస ఇంగిత జ్ఞానం లేదని అర్థమవుతోంది. సీఎంను ఉద్దేశించి ఇష్టానుసారంగా బూతులు మాట్లాడితే మేమంతా మౌనంగా ఉండాలా? థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తే అంబటి రాంబాబుకు మాటలు



సరిగా వస్తాయి. వైకాపాను పూర్తిగా నిషేధించాలి.సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఎన్నికల్లో ఓడిపోయినా వైకాపా నేతల తీరు మారలేదు. వారికి ప్రజలే బుద్ధి చెబుతారు.

రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హతను వైకాపా కోల్పోయింది. నీచ వ్యాఖ్యలు చేస్తూ రోజురోజుకూ వైకాపా నేతలు దిగజారుతున్నారు. అంబటి తక్షణమే క్షమాపణలు చెప్పాలి. వైకాపా పోకడలు చూసి ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వ లేదు. ఈసారి కనీసం ఒక్క సీటూ లేకుండా చేస్తారు.అంబటి రాంబాబూ నీది మనిషి జన్మేనా? నీచంగా మాట్లాడితే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. సీఎం చంద్రబాబు జోలికి వస్తే తాటతీస్తాం. ఇకపై నిజమైన సినిమా చూపిస్తాం. అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలి.

ప్రజాస్వామ్య విలువలు పాటించకుండా.. అహంభావంతో అంబటి చేసిన వ్యాఖ్యలు వైకాపా నైజానికి, ఆ పార్టీ నేతల వికృత చేష్టలకు దర్పణం. అంబటి వ్యాఖ్యలను జగన్ సమర్థిస్తున్నారా? ఈ ఘటనపై జగన్ స్పందించాలి.రాష్ట్రం కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న దార్శనికుడిని అంబటి రాంబాబు తన దూషణలతో అవమానించారు. చంద్రబాబుపై అతను చేసిన వ్యాఖ్యలు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. మా నాయకుడిని దూషించడం అంటే కోట్ల మంది తెలుగు బిడ్డల గౌరవాన్ని కించపరచడమే. అంబటి బహిరంగ క్షమాపణ చెప్పే వరకు విశ్రమించం.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శాస్త్రీయ పద్ధతులు ద్వారా మత్స్యరైతులు అభివృద్ధి చెందాలి




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మత్స్య రైతులు మారుతున్న కాలానుగుణంగా శాస్త్రీయ పద్ధతులు లను ఉపయోగించి అభివృద్ధి చెందాలని ఎన్టీఆర్ జిల్లా మత్స్యశాఖ అధికారిని సిఎస్ చక్రాణి పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం చిన్న నందిగామ గ్రామంలో ఐ సి ఏ,ఆర్ సి ఐ ఎఫ్ ఏ, ఆర్ఆర్సి విజయవాడ వారి ఆధ్వర్యంలో శాస్త్రీయ విధానములో మంచినీటి చేపల పెంపకం పై శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ చక్రాణి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో చేపల పెంపకం ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహాలు, రాయితీలు గురించి ఆమె వివరించారు. సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు.రైతు లు చేపల పెంపకం పై చేపట్టవలసిన పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాధులు నిర్ధారణ నివారణ చర్యల గురించి వివరించారు. జి కొండూరు మండల మత్స్యశాఖ అధికారి తేజస్విని మాట్లాడుతూ మత్స్య రైతులు వారి జీవన ఉపాధి ఏ విధంగా మెరుగుపరచుకోవాలో వివరించారు. చేపల చెరువు లో నీరు ఏ విధంగా పరీక్షించాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించి చేపల చెరువు పెంపకంలో నీటి ప్రాముఖ్యతను వివరించారు. మార్కెట్ చేయడం గురించి రైతులతో ఆమె చర్చించి వారి సందేహ లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చేపల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు పెండెం ఇశ్రాయేలు, ప్రధాన కార్యదర్శి బలు సు బాలస్వామి, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు...

**పెడన,మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు ని అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఇష్టం వచ్చినట్టు అవాకలో చావాకులు పేలితే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో అంబటి రాంబాబు తీరును నిరసన తెలియజేస్తూ అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు సతీమణిని నిండు అసెంబ్లీలో దూషించి వైసీపీ నేతలు పాపం మూటకట్టుకున్నారని, ఇప్పుడు సీఎం చంద్రబాబును దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, మరింత బుద్ధి చెబుతారని వేణుగోపాలరావు అన్నారు. అంబటి భేషరతుగా క్షమాపణ చెప్పాలని, చట్టపరమైన చర్యలకు ఆయన సిద్ధంగా ఉండాలని చెప్పారు. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాల వల్ల ప్రజలు ఆ పార్టీని సమాధి చేయడం ఖాయమని తెలిపారు. సీఎం చంద్రబాబుపై పరుష పదజాలం వాడిన అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, బాజిద్ బెగ్,గఫార్,కమ్మగంటి



వెంకటేశ్వరావు వాహబ్ ఖాన్,బెజవాడ నాగరాజు,అనుముల పూర్ణచంద్రరావు కూర్మ శివానంద్, వీణం శ్రీనివాస్,పరసా సూర్యనారాయణ, ఖుర్షీద్ బేగం వెలికట్ల ప్రసాద్ కర్ణ మోహన,తమ్మా భీమయ్య,సేనాపతి అజయ్,పరసా జితేంద్ర యర్రపోతు నాగేశ్వరావు,వాసా సాంబశివరావు వంకా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**పెడన, మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలంతో సభ్య సమాజం సిగ్గుపడేలా వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని శాసనసభ మాజీ ఉప సభాపతి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ చంద్రబాబును దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజలు మరోసారి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని అంబటి భేషరతుగా క్షమాపణ చెప్పకపోతే చట్టపరమైన చర్యలకు ఆయన సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాల వల్ల ప్రజలు ఆ పార్టీని ఈసడించు కుంటున్నారని అన్నారు.వైసీపీ నాయకులు ఇస్తానుసారం మాట్లాడి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని అంబటి రాంబాబు పై బూరగడ్డ మండిపడ్డారు. వైసీపీ నాయకులను కట్టడి చేయడంలో అపార్టీ అధినేత జగన్ విఫలమయ్యారని ఎద్దేవా చేసారు.

## వైభవంగా చిష్టి బాబా 82వ ఉరుసు మహోత్సవం





**పామర్రు మేజర్ న్యూస్:** హజరత్ జియావుల్ హఖ్ లీమా అల్లా మొహిబుల్లా షా చిష్టి బాబా 82వ ఉర్సు మహోత్సవ వేడుకలు పామ ర్రులో అత్యంత వైభవంగా నిర్వహించారు. హజరత్ సుల్తాన్ ఖలీఫా ఇంటి వద్ద నుండి గంధము ఛాదర్, పువ్వులు, మిఠాయిలు తీసుకొని పామర్రు లోని పురవీధులలో మేళ తాళాలతో భారీగా ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపు బాబా దర్గాకు చేరుకున్న అనంతరం బాబాకు గంధము ఛాదర్ ను సమర్పించి ఫాతెహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని నమాజ్ కార్యక్రమంలో నిర్వహించారు. మహమ్మద్ ఆలి, మహమ్మద్ ఆసిఫ్ అలీ ఖాన్, మహమ్మద్ అఫ్తాబ్ అలీ ఖాన్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖలీల్ రెహమాన్ బృందం, షేక్ ఇస్మాయిల్(ఇంతియాజ్)బృందంలచే నిర్వహిం చిన ఖవ్వాల్ కార్యక్రమం ఆకట్టుకుంది.



## నిబద్ధత గల నాయకుడు చిట్టబ్బాయి

**మోపిదేవి మేజర్ న్యూస్ :** నిబద్ధతగల రాజకీయ నాయకుడు ముత్యాల చిట్టబ్బాయి అని ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు. చల్లపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు ముత్యాల వెంకటరత్నం ( చిట్టబ్బాయి ) ఇటీవల మృతి చెందారు. సిపిఐ, సిపిఎం నాయకులు ఆదివారం మోపిదేవి మండలం మెరకనపల్లి గ్రామంలో ఆయన స్వగృహానికి వెళ్లి చిట్టబ్బాయి చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ పార్టీలు వేరైనా ఎంతో కలివిడిగా ఉండేవారని, నిబద్ధత గల రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్నరన్నారు. అనేక పోరాటాలలో కలిసి పనిచేశామని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గుత్తికొండ రామారావు, కార్యవర్గ సభ్యులు కొల్లూరి శ్రీధర్, సిద్దాబత్తుల వాసు, సిపిఎం నాయకులు వాకా రామచంద్రరావు, మొహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం



**పామర్రు మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించి అందించే అర్జీలపై ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించి సత్వర పరిష్కారం జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన "గ్రీవెన్స్ సెల్ "లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలలో ప్రధానంగా డ్రైనేజి, రోడ్లు, భూ సర్వే, రేషన్ కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, గృహ నిర్మాణం, విద్యుత్ స్తంభాల మార్పు తదితర అంశాలకు సంబంధించి ప్రజలు సమస్యలను వివరించారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే కుమార్ రాజా వెంటనే అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 17 సమస్యలకు సంబంధించిన అర్జీలు రాగా అప్పటికప్పుడే కుమార్ రాజా అధికారులతో మాట్లాడి వాటిలో ఆరు సమస్యలను పరిష్కరింపజేశారు.

## పేకాట ఆడుతున్న ఇరువురు జూదరులు అరెస్టు

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో కాలువ గట్టుపై పేకాట ఆడుతున్న ఇరువురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. జూదం ఆడుతున్నారనే సమాచారం మేరకు పామర్రు ఎస్సై -2 విజయ భాస్కర్ సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఇద్దరు జూదరులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి 6,100 రూపాయల నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఇరువురు జూదరులపై కేసు నమోదు చేసినట్లు రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## అంకమ్మ తల్లికి నైవేద్యాల సమర్పణతో తిరునాళ్ల ముగింపు



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం బిళ్ళనపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి వారి వార్షిక తిరునాళ్లు నైవేద్యాల సమర్పణతో భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహించిన తిరుణాళ్లలో చివరి రోజు ఆదివారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం ప్రాతఃకాల అర్చన అనంతరం సుప్రభాత సేవ, అష్టోత్తర శతనామావళి తదితర పూజలను ఆలయ అర్చకులు పళ్ళ సాయి శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కొండపావులూరి హేమంత్ కుమార్ ఇంటి వద్ద నుంచి మేళతాళాల మధ్య తీసుకువచ్చిన పాల పొంగళ్ళు, నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు కొండపావులూరు వెంకట బాబురావు, హేమంత్ కుమార్, కేటీఆర్ ప్రసాద్, కొండపావులూరి బినోద్ కుమార్, సుసేన్ కుమార్, గుల్లపల్లి చలసాని మహేష్, వీరమాచినేని మహేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అసభ్య పదజాలంతో మాట్లాడే నాయకులను రాజకీయాలనుంచి బహిష్కరించాలి





**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనకు క్లస్టర్9 ఇంచార్జ్ కొమ్మారెడ్డి రాజేష్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు ఆధ్వర్యం వహించగా, సుమారు 500 మంది కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి రాజేష్ మాట్లాడుతూ రాజకీయాల్లో అసభ్య పదజాలాన్ని ఉపయోగించే నాయకులను వెంటనే రాజకీయాల నుంచి బహిష్కరించాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మైండ్ గేమ్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ నాయకులకు మాట్లాడే తీరు, ప్రవర్తన తెలియకపోతే గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వద్ద శిక్షణ తీసుకోవాలని సూచించారు. బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం రాత్రి పగలు లేకుండా దేశ విదేశాల్లో పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నారని, ఆ అభివృద్ధిని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు అసభ్య వ్యాఖ్యలతో దూషణకు దిగుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లకే పరిమితమైనా వైసీపీ మైండ్‌సెట్‌లో మార్పు రాకపోతే ప్రజలు వారిని రాజకీయాల నుంచి శాశ్వతంగా సాగనంపే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. టి.ఎన్.టి.యు.సి నాయకులు జాస్తి భూపతిరావు మాట్లాడుతూ వైసీపీ నాయకుల మాదిరిగా అసభ్య పదజాలంతో మాట్లాడటం తెలుగుదేశం పార్టీ నైజం కాదన్నారు. గతంలో నారా భువనేశ్వరిపై చేసిన అవమానకర వ్యాఖ్యల కారణంగానే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. అయినా వైసీపీ నాయకుల్లో మార్పు రాకపోవడం బాధాకరమని, రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడానికి చంద్రబాబు, లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే వైసీపీ ఈ మైండ్ గేమ్ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ, సీనియర్ రైతు నాయకులు గుండపనేని ఉమామహేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, తుమ్మల బ్రహ్మాజీ, మాదల శ్రీనివాసరావు, తుమ్మల విష్ణుకుమార్, దన్నే దుర్గారావు, యజరపు రంగారావు, యజరపు శ్రీనివాసరావు, నల్లిపోయిన గోపాలకృష్ణ, కొత్తపల్లి రామకృష్ణ, కాళీ రమేష్, చెన్నుబోయిన బీరయ్య, మొవ్వ వేణుగోపాలరావు, కాటూరి విజయభాస్కర్, కర్ర ప్రసాద్ పాల్, మేడికొండ సూర్యప్రకాశ్, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, దన్నే మల్లికార్జునరావు, కాటుమాల పృథ్వీ, కాటుమాల సన్నీ, వీనం వినయ్ కుమార్, బేతా శేష్ కుమార్, అన్నే అనిల్, పోతుమర్తి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబటిని అరెస్ట్ చేయాలంటూ కరకట్టపై నిరసన

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తోట్లవల్లూరు వద్ద కృష్ణా నది కరకట్ట మీద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా అంబటి చేసిన వ్యాఖ్యలు ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే అతనిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు గొరిపర్తి గోపయ్య, వీరంకి శీను, మైనార్టీ సెల్ దౌలా, 12వ వార్డు నెంబర్ బుడ, మైనార్టీ జిల్లా నాయకులు జానీ, వల్లూరుపాలెం మైనార్టీ సెల్ నాయకులు సమీర్, తోట్లవల్లూరు మండల తెలుగు యువత అధ్యక్షులు బొడ్డు నితీష్, పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వల్లూరు కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి 14 బస్తాల ధాన్యం అందజేసిన వక్కలగడ్డ బ్రదర్స్



**హనుమాన్ జంక్షన్, పిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి గ్రామ రైతులు భక్తిశ్రద్ధలతో ధాన్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు వక్కలగడ్డ నారాయణ మాట్లాడుతూ, ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండిన నేపథ్యంలో కోదండ రామస్వామి వారి కృపతో ఆలయంలో జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి తన సోదరుడు వక్కలగడ్డ వీరయ్య, సోదరి కాటూరి రాజితో కలిసి 14 బస్తాల ధాన్యాన్ని దేవ స్థానానికి సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ, వక్కలగడ్డ నారాయణ, వక్కలగడ్డ వీరయ్య సోదరులు 14 బస్తాల ధాన్యం అందజేశారని తెలిపారు. అలాగే నాదెండ్ల రాధాకృష్ణ ఒక కట్ట ధాన్యం, కుర్ర శివరామకృష్ణ ఒక కట్ట ధాన్యం ఆలయానికి విరాళంగా అందజేశారని పేర్కొన్నారు. దాతల సేవాభావాన్ని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## షెడ్ నిర్మాణానికి లక్ష విరాళం

**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాట్య క్షేత్రం కూచిపూడిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శంకరాచార్యులు ఉపదేవాలయం ఎదురుగా షెడ్ నిర్మాణానికి పమిడిముక్కల మండలం అగినిపర్రు గ్రామానికిచెందిన గంటల.ఝాన్సీ రాణి లక్ష రూపాయలు విరాళంగా ఆదివారం దేవాలయ పాలకమండలికి అందజేశారు. ఆమె తన తండ్రి వేమూరి కృష్ణమూర్తి, భర్త గంటల. వెంకటలక్ష్మి నరసింహ శర్మ జ్ఞాపకార్థం గ్రామానికి చెందిన తాడేపల్లి సాంబశివమూర్తి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి ఉపాధ్యక్షుడు పసుమర్తి నారాయణమూర్తి, కోశాధికారి జోశ్యులనాగ జగన్ మోహన రావు, అర్చకులు పెనుమూడి సతీష్ కుమార్ శర్మ లు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో అంబటి దిష్టిబొమ్మ దహనం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** వైసీపీ నేతలు నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావులు వైసీపీ నేతలను హెచ్చరించారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను ఆదివారం చల్లపల్లిలో టీడీపీ నేతలు దహనం చేశారు. స్థానిక ఏటీఎం సెంటరు నుంచీ ప్రధాన సెంటరు వరకు అంబటి దిష్టిబొమ్మకు ఊరేగింపు చేసి ప్రధాన సెంటరులో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, వైసీపీ నేతలు చంద్రబాబు, లోకేష్లపై ఇష్టానుసారం మాట్లాడి రోడ్లపై తిరగలేరనీ చీపుర్లు, చెప్పులతో తరిమికొడతామన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం ఉదంతాన్ని డైవర్ట్ చేసేందుకు వైసీపీ నీచ రాజకీయాలకు తెరతీసిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, షేక్ నబీఘోరి, టీడీపీ నేతలు జల్లూరు ప్రసాద్, రావి చిట్టి, రావెల్ల ఉదయ్ కుమార్, మొర్ల శివ తాతా ప్రదీప్, ఏసి. బాబు, వాసిరెడ్డి రాకేష్, రావి రాజు, గొరిపర్తి సుబ్బారావు, షేక్ ఇబ్రహీం, షేక్ సిలార్, అమీర్ జానీ, నర్రా చిన్ని, తుటారం ప్రసాద్, కోట సత్యం, జన్ను నాంచారయ్య, పి.నరేష్ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెనుమత్స గ్రామంలలో సింగంశెట్టి బేబీ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదివారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆమెకు 41,870 రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కును ఆయన స్వయంగా ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం లతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన మొవ్వ గోపాలుని బ్రహ్మోత్సవాలు





**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయకార్య నిర్వహణాధికారి ఎస్.వి. సుబ్బారావు ఆలయ అర్చకులు దీవి.సీతారామ హనుమాన్, వంశీ మోహన్ల నిర్వహణలో స్వామివారి పవళింపుసేవతో ఆదివారం ముగిశాయి. ఉదయం నిత్య హోమం, బలిహరణ, చతుర్దశ కలశ స్నాపన, చక్రస్నానం, పూర్ణాహుతి, శ్రీ పుష్ప యాగం, ధ్వజారోహణ, పవలింపు సేవ వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# సోషల్ మీడియా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ వేమన చందన

## మండలం ఫస్ట్ వచ్చిన టెన్త్ విద్యార్థికి రూ.2 వేల నగదు బహుమతి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉంటూ విద్యకు ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత స్థాయికి ఎదగాలని ఘంటసాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వేమన చందన అన్నారు.ఘంటసాల మండలం శ్రీకాకుళం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ చందన మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత సోషల్ మీడియాకు అలవాటుపడి ఆకర్షణతో చెడు స్నేహాలకులోనై అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడటం, మత్తు పదార్థాలు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, ఇతర చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఒత్తిడి లేకుండా విద్యనభ్యసించి టెన్త్ క్లాస్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవిస్తూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఫోన్ల ద్వారా జరిగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ చందన తెలిపారు. అత్యవసర సమయంలో పోలీసులకు 112, సైబర్ నేరాలకు 1930, డ్రగ్స్ నేరాలకు 1972 నెంబర్లకు కాల్ చేయాలన్నారు. ఘంటసాల మండలంలోని టెన్త్ క్లాస్ విద్యార్థుల్లో మండలం ఫస్ట్ వచ్చిన విద్యార్థికి తన జీతం నుంచి రూ.2 వేల నగదు బహుమతి ఇస్తానని ఎస్ఐ చందన ప్రకటించారు. ఎస్ఐ చందనను పలువురు సత్కరించారు. గ్రామ ప్రముఖులు జనసేన సీనియర్ నేత కొండవీటి కృష్ణమూర్తి, కొండా బాబూరావు, జనసేన మండల కార్యదర్శి కొండవీటి శ్రీనివాసరావు, తుమ్మల రంగయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూర్య తేజకు ఘనసత్కారం

**మొవ్వ మేజర్ న్యూస్:** ఏపీపీఎస్ లో గ్రూప్-1 ద్వారా డీఎస్పీగా ఎంపికైన మండల పరిధిలోని కాజ గ్రామానికి చెందిన కోదాటి. సూర్యతేజను మేళతాళాల నడుమఊరేగింపుగా తీసుకుని వచ్చిభావనారుషి దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షుడు కోదాటి నారాయణరావు, కుమారి దంపతులు తేజను అభినందించి శాలువాతో సత్కరించారు. పట్టుదల కృషి ఉంటే యువత అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చునని సూర్యతేజ నిరూపించాడని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి నిర్వహించే శాఖ సేవల ద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సూర్య తేజ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇచ్చిన స్ఫూర్తితో ఈ స్థాయికి చేరుకున్నానని, తొలిసారి మూడు మార్కులలోగ్రూప్ వన్ సాధించలేకపోయినా తాను పట్టుదలతో చదివి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి డిఎస్పిస్థాయికి వచ్చానని పేర్కొన్నారు. తల్లిదండ్రులైన నాగభూషణం(ఆర్టీసీ కండక్టర్) రాజ్యలక్ష్మితోపాటు విజయవాడ శరత్ చంద్ర అకాడమీ డైరెక్టర్ శరత్ చంద్ర ఇచ్చిన ప్రోత్సాహమే నా ఈ స్థితికి కారణమని గ్రామస్తుల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ శరత్ చంద్రను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాటి లీలా నాగేశ్వర రావు, కోదాటి వెంకటేశ్వరరావు, కోదాటి మోహనకృష్ణ,కోదాటి హరికృష్ణ, కోదాటి రవితేజ తదితరులు తోపాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో లయన్ క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సమావేశం




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316డి క్యాబినెట్ సమావేశం చల్లపల్లి స్వగృహఫంక్షన్ హాలులో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వివిపిఎస్.ఆం జనేయులు మాట్లాడుతూ, ఫిబ్రవరి 6వ తేదీన లయన్స్ క్లబ్ 25వ సేవా మహోత్సవం విజయవాడ పోరంకిలోని సేవాభవన్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవామహోత్సవంలో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదవర్గాలకు చేయూత అందించనున్నట్లు చెప్పారు. మహిళలకు కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్చైర్లు, రైతులకు పవర్ స్ప్రేయర్లు ఇలా అనేక యంత్రపరికరాలను పేద కుటుంబాలకు ఉపయోగపడేలా అందచేయనున్నట్లు వివరించారు. లయనక్లబ్కు చెందిన జాతీయ, రాష్ట్రీయ ముఖ్యనేతలు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా ప్రగతిని, సేవాకార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని నాని జిల్లా క్యాబినెట్ సమావేశానికి ఆతిధ్యం అం దించటంతో క్యాబినెట్ బృందం నానిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ గవర్నర్ ఎన్వివి. ప్రసాద్, రెండవ గవర్నర్ శ్రీనివాసరెడ్డి, మాజీ గవర్నర్ గద్దె శేషగిరి, మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ దామెర్ల శ్రీశాంతి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కార్యదర్శి ఎం.చక్రధర్, కోశాధికారి ఆర్.శ్రీలక్ష్మి, చల్లపల్లి క్లబ్ అధ్యక్షుడు మ ఎమ్మనేని నానిలు ప్రసంగించారు. క్లబ్ రీజియన్ ఛైర్పర్సన్లు, జోన్ ఛైర్పర్సన్లు, డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్పర్సన్లు, చల్లపల్లి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ మలయాళ సద్గురు వైభవ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా ముగింపు





**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్డులోని పవన్ & పవన్ జ్ఞాన మందిరంలో నిర్వహించిన శ్రీ మలయాళ సద్గురు వైభవ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు జ్ఞానశాంతి హోమంలో పాల్గొని, శ్రీ సద్గురు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీల ఆశీర్వాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాతృశ్రీ అనసూయమ్మ, యనమదల మహంకాళిరావు, అవిర్నేని చౌదరి తదితరులు యార్లగడ్డ వెంకట్రావును ఘనంగా సన్మానించి సద్గురు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఉదయం నుంచే ప్రారంభమైన కార్యక్రమాల్లో నిర్వహించిన శాంతి హోమం భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది. వందలాది మంది భక్తులు స్వయంగా హోమంలో పాల్గొని జన్మ చరితార్థం చేసుకున్నారు. హనుమాన్ జంక్షన్ ప్రాంత చరిత్రలో ఇంత భారీ స్థాయిలో హోమం జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆధ్యాత్మిక శోభను మరింత పెంచారు.

## అంగరంగ వైభవంగా మొవ్వగోపాలని కళ్యాణం



**మొవ్వమేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామివారి అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్య నిర్వహణాధికారి ఎస్. వి. సుబ్బారావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దీవి. సీతారామహనుమాన్, వంశి మోహన్ల సంయుక్త నిర్వహణలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి



కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిత్య హోమం, బలిహరణ, లోకకళ్యాణార్థం సమస్త గ్రహదోష పరిహారార్థం, హనుమత్ సుదర్శన, నారసింహ హోమశీ, ఎదుర్కోలు సన్నాహం వంటి కార్యక్రమాలు అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు సీతారామ హనుమాన్, వంశీ మోహన్లు తీర్థప్రసాదాలు అందించారు.

## దంత ఆరోగ్యంపై అవగాహన



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్డులోని శ్రీ లక్ష్మి దంత వైద్యశాల నిర్వాహకులు, ప్రముఖ డెంటల్ సర్జన్ డాక్టర్ ఎ. యువ ప్రశాంతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ శిబిరంలో 80 మంది రోగులు పాల్గొని సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్యం అందించడంతో పాటు ఉచితంగా మందులు, టూత్పేస్టులు, బ్రష్లు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా పిల్లల దంత సంరక్షణ, పళ్ళ ఎత్తువంకర సమస్యలు, దంత శుభ్రత, నోటి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ యువ ప్రశాంతి విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ దంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా దంత పరీక్షలు చేయించుకోవాలి" అని తెలిపారు.

## సొంగ రమేష్ మృతి పార్టీకి తీరని లోటు..



**గన్నవరం (ఉంగుటూరు), ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** అంకితభావంతో పార్టీ కోసం పనిచేసే సొంగ రమేష్ లాంటి కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ క్రియాశీల కార్యకర్త, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు వీరాభిమాని అయిన సొంగ రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ అకాల మరణం ఆత్కూరు గ్రామంతో పాటు స్థానిక పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదివారం మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, రమేష్ వంటి అంకితభావంతో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని, వ్యక్తిగతంగా తనకు కూడా ఎంతో బాధ కలిగించిందన్నారు. నిబద్ధత కలిగిన కార్యకర్త మృతి దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కొల్లూరి వెంకటేశ్వరరావు సమాచార శాఖకు వన్నె తెచ్చారు



సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు స్వర్ణలత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** డ్రైవరు కొల్లూరి వెంకటేశ్వరరావు అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి సమాచార శాఖకు వన్నె తెచ్చారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్ స్వర్ణలత ఆయన సేవలను కొనియాడారు. కృష్ణా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయ డ్రైవరు కొల్లూరి వెంకటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం నగరంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద ఎన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన వీడ్కోలు అభినందన సభకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు, అధికారులు, సిబ్బంది హాజరై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు, అప్పగించిన బాధ్యతలను పూర్తి విశ్వసనీయతతో, బాధ్యతాయుతంగా నిర్వహించారని, కష్ట సమయాల్లో కూడా ఉద్యోగ బాధ్యతలను ఇష్టపడి చేశారని సేవలను కొనియాడారు. దాదాపు 31 ఏళ్ల పాటు అంకితభావంతో తన ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటం గొప్ప విశేషమని, ఆయన నిబద్ధత, సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకం అన్నారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలాషించారు. అనంతరం సమాచార పౌర సంబంధాల అధికారులు, సిబ్బంది, బంధువులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కనకదుర్గ దంపతులను ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర సమాచార కేంద్రం ఏడి మోహన్ రావు, సహాయ కార్యనిర్వహక సమాచార ఇంజనీరు జె శ్రీనివాసరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి రాజేష్, ఆడియో విజువల్ సూపర్వైజర్ వివిఎస్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్ బి బాలాజీ, విశ్రాంత ఉపసంచాలకులు కె జయరావు, విశ్రాంత డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎస్ శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

# కేంద్ర బడ్జెట్ అభివృద్ధికి దిక్సూచి



**బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ఆర్థిక అభివృద్ధికి దిశా నిర్దేశం చేసేలా ఉందని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ అన్నారు. మౌలిక వసతుల కల్పన, రహదారులు, రవాణా రంగాలకు భారీగా నిధులు కేటాయించడం పట్ల పి. వి. ఫణి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల కనెక్టివిటీ మెరుగుపడి, ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రగతికి తోడ్పడుతుంది అన్నారు. క్రిటికల్ మినరల్స్ కారిడార్, హై స్పీడ్ రైలు కనెక్టివిటీ నుండి డేటా సెంటర్లకు పన్ను ప్రోత్సాహకాలు, ఎలక్ట్రానిక్స్ తయారీకి బలమైన ప్రోత్సాహం, పర్యాటక రంగానికి ప్రత్యేక పథకాలతో మన ఆంధ్రప్రదేశ్ గణనీయంగా లాభపడనున్నది అన్నారు. పెట్టుబడులను వేగవంతం చేయడానికి, ఉద్యోగాల సృష్టికి ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించడం అభినందనీయం అన్నారు. మన రాష్ట్రానికి పట్టణ త్రాగు, మురుగు నీటిపారుదల నిర్వహణకు ఎనిమిది వందల కోట్లు, మన రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి 155.32, రహదారులు, వంతెనల పునర్నిర్మాణం కోసం 350 కోట్లు కేటాయించడం పట్ల ప్రధానమంత్రికి, కేంద్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. బయో ఫార్మా రంగానికి, పార్కుల నిర్మాణానికి, టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి, ఖాదీ, హ్యాండ్లూమ్, హస్త కళల ప్రోత్సాహానికి బడ్జెట్ కేటాయింపులు ఇవ్వడం కూడా సంతోషించదగిన విషయం అన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కీలక నిధులు తేవడంలో విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి కొల్లు రవీంద్ర లకు బ్రాహ్మణుల తరపున, రాష్ట్ర ప్రజల తరపున అభినందనలు తెలుపుతున్నామని పి. వి. ఫణి కుమార్ తెలిపారు.



## కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### 250 మందికి కళ్లద్దాల పంపిణీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎన్టిఆర్ ట్రస్ట్, కొల్లు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 500 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేయగా, ఆదివారం ఉదయం 250 మందికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ స్థలాల స్వాధీనంపై తగు చర్యలు తీసుకోవాలి



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** గండిగుంట 9 అనధికార లే-అవుట్లలోని కమ్యూనిటీ స్థలాల స్వాధీనంపై పంచాయితీరాజ్ కమీషనర్ మైలవరపు వి.ఆర్. కృష్ణ తేజ్ ని తగు చర్యలకై ఆదేశించిన,పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి. శశిభూషణ్ కుమార్ కృష్ణాజిల్లా,ఉయ్యూరు మండలం, గండిగుంట గ్రామ పంచాయితీలోని 9 అనధికార లే-అవుట్లలోని కమ్యూనిటీ స్థలాల స్వాధీనంపై తగు చర్యలు తీసుకొని ఆ సమాచారాన్ని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్కు పంపించాలని పంచాయితీ రాజ్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్. వి ఆర్. కృష్ణ తేజని ఆదేశించారు. ఈమేరకు పంచాయితీ రాజ్ శాఖ అసిస్టెంట్ సెక్రటరీ బి. పద్మజ ఉత్తర్వులను జారీ చేశారు. గండిగుంట గ్రామపంచాయితీలోని సర్వేనెంబర్లు 218,219,228/1ఎ, 2బి. 2సి,226/3,229/2,258/2,259/1లలోని అనధికార లే-అవుట్లలోని కమ్యూనిటీ స్థలాల స్వాధీనానికి పంచాయితీరాజ్ ముఖ్యకార్యదర్శి, కమీషనర్ వి.ఆర్ కృష్ణతేజను ఆదేశించారు. ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ది.22.12.2022న చేసిన పిర్యాదు మేరకు పంచాయితీరాజ్ ముఖ్యకార్యదర్శి ఈ ఉత్తర్వులను జారీ చేసారు. కృష్ణాజిల్లా, ఉయ్యూరు నుండలం,గండిగుంట గ్రామ పంచాయితీలో 1988-89 సంవత్సరం నుండి 2011వ సవతరం వరకు 18 లే-అవుట్లకు గానూ 9 లే-అవుట్లకు అనుమతి లేదు. లే అవుట్ ల యాజమానులు గండిగుంట గ్రామ పంచాయితీకి కమ్యూనిటీ స్థలాలను కానీ, రహదారులను కానీ స్వాధీనం చేయలేదు. ఈ అనధికార లే-అవుట్ల జి.ఓ.ఎం.ఎస్. నెం.67. పి.ఆర్. & ఆర్.డి. (పిటిఎస్.4) విభాగం, తేది 26.02.2002. జి.ఓ.ఎం.ఎస్. నెం.188. పి.ఆర్. & ఆర్.డి. (పిటిఎస్.4) విభాగం, తేది 21.07.2011 ప్రకారం స్వాధీన చేసుకోగలందులకు, ఈ అనధికార లే-అవుట్లపై గౌరవ లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణ రెడ్డి ఉత్తర్వులు ఉన్నప్పటికి 2020సంవత్సరం నుండి చర్యలను తీసుకొని పంచాయితీ కార్యదర్శులు, పంచాయితి విస్తరణాధికారులు. నూజివీడు గుడివాడ డి.ఎల్.పి వోలు, జిల్లా పంచాయితీ అధికారులు, జిల్లా కలెక్టర్లపై తగిన విచారణకు ఆదేశించాలని ది.22.12.2025న పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్కి జంపాన శ్రీనివాస గౌడ్ పిర్యాదు చేయటం జరిగింది. అని తెలిపారు.



## బాలికల ఆరోగ్య రక్షణకు కృష్ణా కలెక్టర్ చొరవ

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని శ్రీకాకుళంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రేరణ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఇన్సనేటర్ను అందించారు. ఆ యంత్రాన్ని శ్రీకాకుళం బాలికల వసతి గృహంలో బిగించగా హాస్టల్ వార్డెన్ పి.జ్ఞాన సుందరి ఆదివారం ప్రారంభించారు. వార్డెన్ జ్ఞాన సుందరి మాట్లాడుతూ సంకల్పం హాస్టల్ విద్యార్థుల శ్రేయస్సుకు మా వంతు కృష్ణాజిల్లా కలెక్టర్ ప్రేరణతో కృష్ణాజిల్లా అధికారుల సహకారంతో సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రత కోసం ఏర్పాటు చేసిన డిస్పోజల్ యంత్రాలను అందించారన్నారు. ఆ యంత్రాన్ని శ్రీకాకుళం బాలికల హాస్టలు అందించగా ఆ యంత్రాన్ని బిగించి విద్యార్థినిలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. బాలికల వసతి గృహాల్లోని బాలికల సౌకర్యార్థం డిస్పోజల్ యంత్రాన్ని అందించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి మా హాస్టల్ విద్యార్థినిలు తరుపున, వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వార్డెన్ జ్ఞాన సుందరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నిషియన్లు, విద్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్**



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు పై అసభ్య పదజాలంతో సభ్య సమాజం సిగ్గుపడేలా వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని శాసనసభ మాజీ ఉప సభాపతి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసారు. చంద్రబాబును దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హేచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజలు మరోసారి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని అంబటి భేషరతుగా క్షమాపణ చెప్పకపోతే చట్టపరమైన చర్యలకు ఆయన సిద్ధంగా ఉండాలని వ్యాస్ హేచ్చరించారు. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాల వల్ల ప్రజలు ఆ పార్టీని ఈసడించు కుంటున్నారని అన్నారు. వైసీపీ నాయకులు ఇస్తానుసారం మాట్లాడి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని అంబటి రాంబాబుపై బూరగడ్డ మండిపడ్డారు. వైసీపీ నాయకులను కట్టడి చేయడంలో అపార్టీ అధినేత జగన్ విఫలమయ్యారని ఎద్దేవా చేసారు.

## వసతి గృహాలకు ఇన్సినిరేటర్ యంత్రాలు పంపిణి



**మొవ్వ మేజర్ న్యూస్ :** బాలికల వసతి గృహాల్లో బాలికల ఆరోగ్య రక్షణ కోసంఇన్సినిరేటర్ యంత్రాలను జిల్లా అధికారులు ఆదివారం అందించారు. అందు లో భాగంగా మండలంలోని బిసి, ఎస్సీ బాలికల వసతి గృహాలకు నాలుగు పరికరాలను పంపిణీ చేశారు. కూచిపూడిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో 42 మంది, బిసి బాలికల వసతి గృహంలో 46 మంది, మొవ్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో 75 మందికి, బిసి బాలికల కాలేజీహాస్టల్ 20 మంది ఈ పరికరాన్ని వినియోగించుకోనున్నట్లు వసతి గృహం అధికారి శైలజ తెలిపారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999